మతవాదంతో కార్పొరేట్లకు ఊడిగం చేసే మోడీని గద్దె దింపాలి

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 27 అక్టోబరు 2025 8 పేజీలు

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై

డిప్యూటీ సీఎం కార్యాలయం ముట్టడికి సిద్ధం కండి

భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్యవర్గ సమావేశం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కత్తిరవి. అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అందలేదని ప్రభుత్వానికి తెలియపరిచారు గత పర్వతం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని ప్రశ్నించారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగింది నారా లోకేష్ ఇవ్వగలఓ పాదయాత్రలో అనేక సెంటర్ల దగ్గర మేము అధికారంలోకి రాగానే మీ సంక్షేమ బోర్డును పునవర్ధన చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గాని చెప్పడం జరిగింది. పవన్ కళ్యాణ్ మీ వెల్ఫేర్ బోర్డుకు కోటి రూపాయలు సంక్షేమ బోర్డుకు.జమ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది సంవత్సరకాలం గడిచిపోయింది అధికారుల చుట్టూ అనేకమైన వినతి పత్రాలు ఎమ్మెల్యేలకి మంత్రులకి ప్రభుత్వ అధికారులకు జిల్లా కలెక్టర్ కి అనేక దపాలుగా నిరసన తెలియజేసి వినతి పత్రాలు ఇచ్చిన సంక్షే బోర్డు పునరుద్ధనకై ఈ ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకో లేదు గత అసెంబ్లీ సమావేశంలో ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను పునరుద్ధరణ చేస్తాం వాళ్లకి ఎన్నికలలో హామీ ఇచ్చాం అని మీ ఎమ్మెల్యేలు చెప్పిన ఈ ప్రభుత్వానికి తన ఎమ్మెల్యేలు చెప్పిన కూడా ఏమాత్రం సీమ కొట్టినట్టు కూడా లేదని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం ఇప్పటికైనా కూటమే ప్రభుత్వం ముఖ్యమంత్రి 1996 చట్టాన్ని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకే అందే విధంగా ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని పెండింగ్లో ఉన్న 46వేల క్లైయిమ్స్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని భవన నిర్మాణ కార్మికుల సమీకరించి చలో విజయవాడ

-2లో

తిరుమలలో నిండు కుండలా జలాశయాలు

పాపవినాశనం డ్యామ్ వద్ద టీటీడీ చైర్మన్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: గత కొన్ని రోజులుగా తిరుమలలో కురిసిన వర్షాలతో జలాశయాలు నిండు కుండను తలపిస్తున్నాయి. నీటి నిల్వలు పూర్తిస్థాయికి చేరుకోవడంతో పాపవినాశనం డ్యామ్ వద్ద ఆదివారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ హారతి సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలోని జలాశయాలు 95 శాతం నిండిపోవడం శు భ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. పాపవినాశనం, గోగర్భం డ్యామ్ లు పూర్తిగా నిండిపోవడంతో గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. భక్తుల అవసరం కోసం తిరుమలలో ప్రతిరోజూ 50 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవు తుండగా తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి 25 లక్షల గ్యాలన్లు, తిరుమలలోని డ్యామ్ ల నుండి 25 లక్షల గ్యాలెన్ల నీటిని వినియోగిస్తున్నామన్నారు. తిరుమలలో 250 రోజుల నీటి అవసరాలకు సరిపడే నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డ్యామ్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ శాఖను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అదేవిధంగా టీటీడీ చరిత్రలో రికార్డుస్థాయిలో మొదటిసారి ఈ ఏడాది భారీ విరాళాలు వచ్చాయని తెలిపారు. గడిచిన 11 నెలల కాలంలో టీటీడీ ట్రస్టులకు రూ.918 కోట్లు విరాళాలు అందినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, ఈఈ లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మోంథా తుపాన్ పట్ల ప్రభుత్వం అప్రమత్తం

- ప్రత్యేక అధికారుల నియామకం
- తుపాన్ సహాయక చర్యలకు సన్నద్ధత

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారే సూచనలు కనిపిస్తు న్నాయి. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈ అల్పపీడనం ప్రస్తుతం చెన్నైకి తూర్పు-ఆగ్నేయ దిశలో 950 కిలోమీటర్లు, కాకినాడ కు ఆగ్నేయంగా 990 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అప్రమత్తమై, తుఫాన్ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనటానికి ప్రత్యేక అధికారులను నియమించింది. తిరుపతి జిల్లా ప్రత్యేక అధికారిగా పి.అరుణ్ బాబు, జోనల్ అధికారిగా ఆర్.పీ. సిసోడియా లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ నియమించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమన్వయంతో అరుణ్ బాబు తుఫాను పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనటానికి పని చేయనున్నారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం, ఈ అల్పపీడనం అక్టోబర్ 26న లోతైన వాయుగుండంగా, అక్టోబర్ 28న"మోంథా" పేరుతో తీవ్రమైన తుఫానుగా బలపడే అవకాశం ఉంది. అదే రోజు సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం -కాకినాడ మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉందని తెలిపింది. ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో సైక్లోన్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరావాస చర్యలు సమర్థవంతంగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని సూచించింది. అదే విధంగా నష్టాల లెక్కింపు, బాధితులకు పరిహారం పంపిణీ, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ వరకు అధికారులు విధుల్లో కొనసాగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఘనంగా ముక్కంటి పాలకమండలి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ నూతన పాలక మండలి ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఆలయ ఆవరణంలని అంజంజి మండపం వద్ద ప్రమాణ స్వీకార మహెూత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈవో బాపిరెడ్డి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఇటీవల నలుగురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఆదివారంమిగిలిన వారు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పరిపాలన భవనం ఏర్పా టు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలక మండలి కృషి చేయాలన్నారు. అందుకు అవసరమైన సహకారం తాను ఎల్లపుడు అందిస్తానని తెలిపారు. కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ తనకు చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సేవే పరమావధిగా భావించి పనిచేస్తామన్నారు. సామాన్య భక్తులకు మొదటి ప్రాధా న్యత కల్పిస్తామని తెలిపారు. అధికారులను సమన్వయం చేసు కుని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ముట్టడికి సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమం నిర్వహిస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కేతార రాధాకృష్ణ, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగా 12 నెలల కావస్తున్న సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయలా పెండింగ్లో ఉన్న 46,000 క్లైమ్సు రిలీజ్ చేయలేదు అని ఆవేదన చెందుతున్నారు. 2014లో ఇప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికులకు పనిముట్లు ఇచ్చారు ఆ పనిముట్లు ఇంకా లేబర్ ఆఫీస్ లో తూర్పు పట్టిపోతున్నాయి. ఆ పనిముట్లన్నీ ఎవరైతే రిజిస్టర్ అయిన కార్మికులు ఉన్నారు వారికి అందజేయాలని ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం అలాగే పట్టణ మండల ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మికులు ఇంటి అద్దె ఇల్లు కట్టుకోలేక కుటుంబ పోషణ కరువై పనులు సక్రమంగా దొరక్క నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయి. అంటే భవన నిర్మాణ కార్మికులకు చాలా దుర్భర జీవితంలో అనుభవిస్తున్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధన చేయాలి. లేనపక్షంలో భవిష్యత్తు కార్యక్రమం రూపొందిస్తామని ఈ ప్రభుత్వానికి వెచ్చరిస్తు న్నాం. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు. నగర కార్యదర్శి ఎండి రవి, బిల్డింగ్ వర్క్ యూనియన్. అధ్యక్షులు కత్తిరవి బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి హరిబాబు చంద్రబాబు యోగి కార్తీక్ రవి సెల్వ ఆదం మేస్త్రి జై రామ్ మేస్త్రి యేసు. భాష తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఆరోగ్య రంగంలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్

విశాలాంధ్ర–తిరుపతి రూరల్: ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ సంస్థ స్థాప కుడు, ఛైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్, అలాగే సంస్థ డెప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అలీషా మూపెన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును యూఏఈ పర్యటన సందర్భంగా దుబాయ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ సంస్థ పెట్టుబడి ప్రణాళికలు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య సేవల అభివృద్ధి అవకాశాలు పై సవివరంగా చర్చించారు. రాష్ట్ర ప్రజలకు అధునాతన వైద్య సదుపాయాలను అందించేందుకు, అలాగే ప్రైవేట్ రంగం భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు అనుకూల మార్గాలను ఈ సమావేశంలో పరిశీలించారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఆరోగ్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ ప్రతినిధులు తమ సంస్థ అనుభవాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

కల్తీ మద్యంపై అవగాహన

విశాలాంధ్ర–వెంకటగిరి: వెంకటగిరి పట్టణములోని క్రాస్ రోడ్ వద్ద శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు కల్తీ మద్యం గురించి వైన్ షాప్ నందు వినియోగదారులకు మరియు షాప్ యాజమాన్యంకు అవగహన చేసిన ఎన్డీఏ నాయకులు మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్, పట్టణ, రూరల్, డక్కిలి మండలాల అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ, కమిటీ సభ్యులు, రూరల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు టిటిడి బోర్డు కీలక భేటీ

వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీలో మార్పులు!

విశాలాంధ్ర–తిరుమల కల్చరల్: తిరుమలలో ప్రతి ఏటా ఉత్తర ద్వారా దర్శనాలు కొన్ని ఏళ్లుగా పది రోజులపాటు తెరిచి ఉంచుతున్నారు. కాగా ఏడాది డిసెంబర్ 31న వైకుంఠ ఏకాదశి రోజు తెరుచుకోనున్న వైకుంఠ ద్వారాలు. పది రోజులపాటు తెరిచి ఉంచాలా. లేదంటే కొందరు చేస్తున్న సూచనల మేరకు ముక్కోటి ఏకాదశి ద్వాదశి రెండు రోజులే వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు అందుబాటులో ఉంచాలా అనే దానిపై చర్చ మొదలైంది. ఈ ఏడాది జనవరి 8న వైకుంఠ ద్వార దర్శనం టోకన్ల జారీలో జరిగిన అపశృతిని దృష్టిలో ఉంచుకొని టిటిడి ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందో మరి. తాజాగా శ్రీనివాసనంద సరస్వతి ఇదే విషయం పైన స్పందించారు. ఎవరైనా వైకుంఠ ద్వారం నుంచి వెళ్లి శ్రీవారిని దర్శించుకోవాలంటే ఏకాదశి ద్వాదశి రోజుల్లోనే దర్శించుకోవాలని తేల్చి చెప్పారు. వైకుంఠ ఏకాదశి పది రోజులు పాటు ఉంటుందని స్పష్టం చేశారు. 2020 కంటే ముందు తిరుమలలో కేవలం రెండు రోజులు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికీ అదే విధానం అమలు చేస్తున్నారు అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఈ ఏడాది జనవరిలో తిరుపతిలో టికెట్లు జారీ కేంద్రాల వద్ద చోటు అపశృతి చోటుచేసుకుంది. దీంతో టికెట్ల విషయంలో మార్పులు చేయాలని ప్రభుత్వం నుంచి సూచనలు అందాయి. మరోవైపు డిసెంబర్ 31, జనవరి 1 ఈ రెండు రోజులు ఏకాదశి ద్వాదశి పర్వదినాలు కావడం మరోవైపు నూతన సంవత్సరం తొలి రోజున భక్తుల తాకిడి ఒత్తిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. దీంతో ఈనెల 28న జరిగే బోర్డు సమావేశంలో టిటిడి రానున్న వైకుంఠ ద్వార దర్శనాలు, టికెట్లు జారీ, భక్తుల రద్దీ ఏర్పాట్లు పైన చర్చించి నిర్ణయం తీసుకోనుంది.

వైకాపా తుఫాన్ ఎఫెక్ట్..?!

-పాలసముద్రం ఎంపిపి పై వేటుకు సిఫారసు

-అసమ్మతి శిబిరం విజయవంతం

విశాలాంధ్ర–వెదురుకుప్పం: వైసీపీ లో వర్గవిభేదాలు రాజుకున్న పరిస్థితి మరోసారి తెరపైకి వచ్చింది. ఆదివారం మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి,ఆయన కుమార్తె కృపాలక్ష్మి కి వ్యతిరేకంగా కార్యాచరణ శిబిరం ను పాలసముద్రం మండలంలో ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. సంబంధిత ఫోటోలు వీడియోలు షోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ క్రమం లోనే జీడి నెల్లూరు వైకాపా లో అసమ్మతి "తుఫాన్" అనే శీర్షిక తో విశాలాంధ్ర కథనాన్ని ప్రచురించింది. వార్తా కథనం లో భాగంగా అసమ్మతి శిబిరం జరుగుతున్నట్లు పేర్కొంది.దీంతో నియోజకవర్గ ఇంచార్జి కృపాలక్ష్మి అసమ్మతి నేతలకు ఆశ్రయం ఇచ్చిన నేతను గుర్తించి పార్టీ నుంచి వేటు వేయాలని నిర్ణయించుకుందని,ఆమేరకు వివరాలు ఆరా తీసి ప్రథమ చర్యలలో భాగంగా పాలసముద్రం మండలం వైకాపా సీనియర్ నేత శివప్రకాశ్ రాజు,అతని సతీమణి ఎంఎంపి శ్యామల ను పార్టీ నుంచి బహిష్కరించాలని సిఫార్సు చేస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి కి లేఖను సమర్పించినట్లు ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి నేత వివరించారు.ఆమె పంపిన లేఖ వివరాలు మీడియాకు అందించారు.కాగా2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టిడిపి గెలుపుకు శివప్రకాశ్ రాజు అతని భార్య ఎంపిపి శ్యామల పనిచేశారని సిట్టింగ్ ఎమ్మెల్యే థామస్ తో కలసి టిడిపి కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారని, వారిపై సస్పెన్షన్ వేటు వేయా లని పేర్కొన్నారు. ఆది వారం అసమ్మతుల శిబిరానికి వెళ్లే కొందరు అసమ్మతి నేతల మీద కూడా నిఘా ఉంచినట్లు సమాచారం.శిబిరం ప్రారంభం కాక ముందే సస్పెన్షన్ విధించాలని సిఫార్సు లేఖ విషయం అసమ్మతి నేతల దృష్టికి వెళ్లినా,..ఎం జరిగినా తగ్గేదే లేదంటూ సదరు నేతలు శిబిరాన్ని కొనసాగించినట్లు తెలియవచ్చింది.పార్టీలో ప్రధాన సామాజిక వర్గం అయిన రెడ్డి వర్గం కు సంబంధించిన కీలకమైన నేతలు ఈ రహస్య శిబిరానికి భారీ స్థాయిలో నాయకుల సమీకరణ చేసినట్లు సమాచారం.ఈ సందర్భంగా జీడి నెల్లూరు నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ నాయకత్వం కోసం తామంతా ఏకం అవుతున్నామని త్వరలోనే పూర్తి వివరాలు మీడియా సమావేశంలో వెల్లడిస్తామని ఆ పార్టీ నేతలు తెలిపారు. ఈ అసమ్మతి తుఫాన్ ఎఫెక్ట్ ఎవరిని ఏ తీరానికి చేరుస్తుందో వేచిచూడాల్సిందే..

కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర–తిరుపతి కలెక్టరేట్: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తుఫానుకు సంబంధించి తిరుపతి జిల్లాలో పెద్దగా వర్షాలు కురిసే అవకాశాలున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం తిరుపతి కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేశారు. కాంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇరిగేషన్, విద్యుత్, ఆర్అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యుఎస్, మెడికల్, పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి తుఫాను సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశాలు చేశారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.., "మోంథా" తుఫాను ఈ నెల 27, 28, 29 తేదీలలో మరింత తీవ్ర ప్రభావం చూపనుందని హెచ్చరికలు ఉన్నాయని అందువల్ల అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యుత్ స్థంబాలు, ఇరిగేషన్, రోడ్, కెనాల్, మేజర్, మైనర్ ప్రాజెక్టుల స్థితిపై పరిశీలనలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ఆర్డబ్ల్యుఎస్ శాఖ త్రాగునీటి ట్యాంకర్లను సిద్ధంగా ఉంచి వర్షాభావ ప్రాంతాలకు సరఫరా చేయాలని ఆదేశించారు.

తుపాన్ నేపథ్యంలో అప్రమత్తమైన అధికార యంత్రాంగం

నేడు పాఠశాలకు సెలవు. పిజిఆర్ఎస్ రద్దు

విశాలాంధ్ర–చిత్తూరు: తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణా శాఖ జారీచేసిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రంగం అప్రమత్తమైంది. తుఫాన్ కారణంగా సోమవారం జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా సచివాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో తుఫాను పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేకంగా సీనియర్ ఐఏఎస్ అధికారి గిరీషను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. తుఫాన్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికార యంత్రం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఇది వరకే కురిసిన వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఈ తుఫాన్ తో ప్రమాదం పొంచి ఉన్న కారణంగా ఇరిగేషన్ అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ పోలీస్ ఫైర్ విద్యుత్ తదితర శాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలో ప్రమాద స్థాయిలో ఉన్న చెరువులు కుంటలను నిత్యం అధికారులు పర్యవేక్షించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతాల్లోనే ప్రజలను ఇదివరకే స్థానిక అధికారులు అప్రమత్తం చేశారు. అధికారులందరూ అందుబాటులో ఉంటూ తుఫాన్ కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రధానంగా లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఇది వరకే కురిసిన వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఈ తుఫాన్ తో ప్రమాదం పొంచి ఉన్న కారణంగా ఇరిగేషన్ అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ పోలీస్ ఫైర్ విద్యుత్ తదితర శాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలో ప్రమాద స్థాయిలో ఉన్న చెరువులు కుంటల ను నిత్యం అధికారులు పర్యవేక్షించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతాల్లోనే ప్రజలను ఇదివరకే స్థానిక అధికారులు అప్రమత్తం చేశారు. అధికారులందరూ అందుబాటులో ఉంటూ తుఫాన్ కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు

తహశీల్దార్ నాగరాజు

విశాలాంధ్ర-కార్వేటి నగరం: రానున్న రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తం గా ఉండాలని, తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కార్వేటి నగరం తహశీల్దార్ నాగరాజు తన సిబ్బందిని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో అధికారులు వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి నష్టం జరిగినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ఈ చర్యలు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని సూచించారు. కార్వేటి నగరం మండల ప్రజలు ప్రత్యేక అవసరాల కోసం, మీరు 94910 77031 నంబర్‌కు కూడా కాల్ చేయవచ్చని తెలిపారు.

కలుజులు పారుతున్న చెరువులు

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి చెరువులు గత 15 రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు పూర్తిగా నిండి కలుజుల పారుతున్నట్లు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెనుమూరు మండలంలోని అల్లాల్ చెరువు. పెద్ద చెరువు. రామలింగ మహాసముద్రం. గుంటుపల్లి చెరువు. పులికల్లు చెరువు. తదితర చెరువులన్నీ పూర్తిగా పూర్తిగా నిండి కలుజుపారి వృధాగా కల్వకుంట ఎన్టీఆర్ జలాశయానికి వరద నీరు భారీగా చేరడంతో ఎన్టీఆర్ జలాశయం ఆదివారం ఉదయం ఇరిగేషన్ వారు అప్రమత్తమై ఐదు గేట్ల నెత్తి నీటిని సముద్రం లోకి వదలడం జరిగిందన్నారు. ఈ వర్షాలకు చెరువులు నిండడంతో పంటలకు అనుకూలంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.

నేడు పిజిఆర్ఎస్ రద్దు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: 'మొంథా' తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) రద్దు పరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు "మొంథా" తుఫాను కారణంగా సహాయకచర్యలలో ఉన్నందువలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా, రెవెన్యూ, మండల కేంద్రాలకు వెళ్లరాదని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు.

చైర్మన్, సభ్యులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొట్టె సాయి ప్రసాద్, సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి నాదెండ్లతో భేటీ అయి పలు విశాలపై చర్చించారు. అనంతరం ఆలయ ఈవో బాపిరెడ్డితో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సీవీనాయుడు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు, సామాన్యభక్తులకు పెద్దపీట వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోగినేని భాస్కర్‌నాయుడు, ప్రకాష్‌నాయుడు, సత్రవాడ ప్రవీన్, అంజూరు సుధాకర్, గోగినేని సురేష్‌నాయుడు, గల్లా సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ఎంఎల్ఏ పులివర్తి నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ పథకాన్ని అర్హత గల ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ పులివర్తి నాని పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆవాస్ ప్లస్ సర్వే ద్వారా ఇంటి స్థలము మరియు పట్టా ఉన్నవారికి అనగా (పొజిషన్ సర్టిఫికెట్, రిజిస్టర్ పట్టా లేదా గవర్నమెంట్ పట్టా) ఉన్నవారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం క్రింద చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అన్ని పంచాయతీలకు సంబంధించి ఎవరైతే ఇంటి మంజూరుకు అర్హులైన వారు ఉంటారో వారందరూ సంబంధిత గ్రామ సచివాలయంలో నవంబర్ 5వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మీ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా మీరు మీ వివరాలను ఆవాస్ యాప్ లో పొందుపరచాల్సి ఉంటుందన్నారు. అందుకు గాను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ సహాయ సహకారాలు అందిస్తారని చంద్రగిరి నియోజకవర్గంలోని ఎన్ డిఎ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మీ మండలాలలో, పంచాయతీల్లో, గ్రామాలలో ఈ యొక్క సమాచారాన్ని అర్హులైన లబ్ధిదారులందరికి తెలియజేసి నవంబర్ 5 వ తేదీ లోపల నమోదు చేసుకునే విధంగా చేయాలని కోరారు.

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-గూడూరు: నేరాల నియంత్రణకే కార్డాన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని గూడూరు రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఆదవయ్య కాలనీ ప్రాంతంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డన్ అండ్ సెర్చ్ సమయంలోఅనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, వారి వివరాలు సేకరించారన్నారు. అనుమానాస్పద వాహనాలను సరిచూసి, రికార్డులు లేని 11 టూ-వీలర్లు, 3 ఆటోలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈయన వెంట ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తిరుచానూరు సిఐ సునీల్‌కుమార్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను ప్రభావం కారణంగా తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు, గాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సునీల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటల దగ్గరికి ఎవరూ వెళ్లరాదని, వేదాంతపురం స్వర్ణముఖి నదిలో జరిగిన సంఘటన తన మనసును ఎంతో కలిచివేసిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు సురక్షిత ప్రదేశాల్లోనే ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్ ఆదేశాల మేరకు అవసరమైన పరిస్థితుల్లో అధికారులు ఏర్పాటు చేసిన సురక్షిత కేంద్రాలకు తరలించాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే తిరుచానూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

వృత్తి విద్యా కోర్సులపై అవగాహన

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని విజలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు వివిధ రంగాల్లో రాణించి స్వశక్తి తో పరిశ్రమలు స్థాపించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వారిలోని నైపుణ్యాన్ని గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం కల్పించే విధంగా వృత్తి విద్యా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదివారం వృత్తి నైపుణ్యాన్ని అంది పుచ్చుకునేందుకు పరిశ్రమల ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా శాంతీపురం మండల కేంద్రంలోని టీవీఎస్ షోరూం, గుంజార్ల పల్లి లోని దనియా సోలార్ పవర్ ప్లాంట్, తమ్మిసి లోని ఖుషీ మిల్క్ డైరీ, తదితరాలపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు శివకుమార్, హరీష్, వివేకానంద, మరియు పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా మృతి బాధాకరం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా మృతి బాధాకరమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. ఈయన మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యవర్గ దర్శి సభ్యులు జి.హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, తిరుపతి సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ కాలేషా మృతి సీపీఐ పార్టీ కి తీరని లోటు అన్నారు. ఆయన తుది శ్వాస వరకు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారు అన్నారు. గూడూరు పట్టణంలో పేదలకు నివేశ స్థలాల కోసం పోరాటంచేశారు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారు అన్నారు. ఆయన అకాల మరణం పార్టీ కి తీరని లోటు అన్నారు. అనంతరం సీపీఐ నాయకులు కాలేషాపార్థివ దేహానికి సీపీఐ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సి.వి.ఆర్ కుమార్, నారాయణ, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఇన్సాఫ్ నాయకులు జమాల్ కాలేషా మృత దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సోమవారం మధ్యాహ్నం గూడూరు పట్టణంలో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

నష్టం వాటిల్లకుండా చూసుకోవాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ఎంపీడీవో వెంకట్ రత్నమ్మ ఆదివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సిబ్బందితో మాట్లాడుతూ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం సోమవారానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు, ఆదివారం అతి భారీ వర్షాలు, సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో తుపాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అధికారులు ప్రజలను, సచివాలయం సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆమె ఆదేశించారు.

దేశం పార్టీ కార్యకర్త మృతి సంతాపం వ్యక్తం చేసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ కి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కి చెందిన పద్మనాభం తండ్రి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరమణ అక్కడికి చేరుకుని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచ్ పెరుమాళ్, మైనార్టీ నాయకులు ఆదిల్ బాషా, చాంద్ బాషా, ముని రెడ్డి పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయాన్ని లాభాపేక్ష లేకుండా అభివృద్ధిపరచాలి

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. పెరుగుతున్న భక్తుల దృష్ట్యా ఆలయాన్ని అనుకుని ఉన్న ప్రైవేట్ భక్తుల ఆస్తులను భక్తుల విరాళంతో ఇటీవల కొనుగోలు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పాలకమండలి తొలి సమావేశం ఆదివారం సాయంత్రం చైర్మన్ మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల సమస్యలపై ప్రధానంగా చర్చ జరిగింది. ఆలయానికి నెలకు మూడు లక్షలు ఆదాయం వస్తుండగా సిబ్బంది జీతభత్యాలకు పదకొండు లక్షలు వ్యయం అవుతున్నట్లు గుర్తించారు. వర్షాలకు గర్భాలయం పై పడే వర్షపు నీరు ఆలయంలోకి వస్తుందని దీని వల్ల భక్తులకు ఇబ్బందిగా ఉందని ఈఓ జయకుమార్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వర్షపు నీరు ఆలయంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. కాగా టిటిడి నుంచి ఇద్దరు వేదపారాయణులు ఆలయంకు వచ్చారని గత కొంత కాలంగా వారు ఆలయానికి రావడ లేదని చెప్పారు. టిటిడి ఉన్నతాధికారులతో మాట్లాడి వేదపారాయణులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. గంగమ్మ ఆలయ అభివృద్ధికి చేపట్టే ఏ పనిలోనైనా నాణ్యత దెబ్బతినకుండా తక్కువ మొత్తంతో పని చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. గంగమ్మ తన సేవ చేసుకునే భాగ్యం మనకు కల్పించిందన్న భావనతో ప్రతి ఒక్క పాలకమండలి సభ్యుడు పని చేయాలని ఆయన కోరారు. తనతో సహా ఎవరు చెప్పిన ఆలయానికి నష్టం జరిగే పనిని పాలకమండలి ఆమోదం తెలపరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులను పాలకమండలి సభ్యులకు అధికారులు పరిచయం చేశారు.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసిల్దార్ సంతోష్ సాయి

విశాలాంధ్ర-పాకాల: మొంథా తుఫాన్ పట్ల పాకాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సంతోష్ సాయి చెప్పారు. 27, 28, 29, తేదీలు చాలా కీలకమైన రోజులన్నారు. 28వ తేదీ అర్ధరాత్రి, లేదా29వ తేదీ ఉదయం సమయంలో మంత తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని, ఈ సమయం లో 70-100 కిలోమీటర్లు వేగంతో బలమైన గాలులు వీచేఅవకాశం ఉందన్నారు. రాబోవు నాలుగు రోజులు మోస్తరు నుండి అతి భారీగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలియజేయడం జరిగిందన్నారు. కావున పాకాల మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన వస్తువులను ముందుగానే తెచ్చుకోవాలని సూచించారు. తుఫాన్ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో 24 గంటలపాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వర్షాల వల్ల ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే పాకాల తహసిల్దార్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ 9492712100 కి సమాచారం తెలియజే యాలని తహసిల్దార్ సంతోష్ సాయి తెలిపారు.

నాదెండ్ల మనోహర్‌కు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-రేణిగుంట: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు రోజుల తిరుపతి పర్యటన ముగించుకొని రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌ను సన్మానించిన తోట కృష్ణయ్య

విశాలాంధ్ర-వెంకటగిరి: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మరియు హస్తకళ అభివృద్ధి చైర్మన పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షతన శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ గా కొట్టే సాయి మరియు డైరెక్టర్లుగాలు దండి రాఘవయ్య మరియు పగడాల మురళి ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గం నుండి తోట కృష్ణయ్య మరియు రాపూర్ నుంచి జలీల్ రాజేష్ మరియు చెరుకు లోకేష్ స్వామి. వెంకట రమణయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా కడప. నెల్లూరు జిల్లా నుంచి జనసైనికులు వీర మహిళలు నాయకులు కార్యకర్తలు హాజరై పై కార్యక్రమాన్ని దిగ్విజయ చేయడం జరిగినది. అందుకు వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాము

తిరుపతిలో భారీగా వాహన తనిఖీలు

13 ప్రైవేట్ బస్సులు స్వాధీనం,.. 27 బస్సులపై కేసులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి నగరంలో రవాణా శాఖ, పోలీసు శాఖ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అనేక ప్రైవేట్ బస్సులలో భద్రతా లోపాలు బయటపడ్డాయి. ఈ తనిఖీల్లో మొత్తం 27 ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేయగా, 13 బస్సులను స్వాధీనం చేసుకున్నారు. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పర్యవేక్షణలో ఈ వాహన తనిఖీలు జరిగాయి. ప్రయాణికుల భద్రత, అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర సదుపాయాల పరిశీలనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ.. ప్రయాణికుల ప్రాణ భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఏప్రిల్ 2019 తర్వాత రిజిస్టర్ అయిన బస్సుల్లో ఎఫ్‌డిఏఎస్(ఫైర్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టమ్), అక్టోబర్ 2023 తర్వాత రిజిస్టర్ అయిన బస్సుల్లో ఎఫ్‌డిఎస్ఎస్ (ఫైర్ డిటెక్షన్ అండ్ సప్రెషన్ సిస్టమ్) తప్పనిసరిగా అమర్చాలని, ఈ వ్యవస్థలు లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్, బెంగళూరు, సేలం, మధురై, పాండిచ్చేరి, జబల్పూర్ ప్రాంతాల నుండి తిరుపతికి చేరుకున్న బస్సులను తనిఖీ చేశారు. ఎఫ్‌డిఏఎస్, ఎఫ్‌డిఎస్ఎస్ పరికరాలు లేని కారణంగా 13 బస్సులను స్వాధీనం చేసుకుని మంగళం ఆర్టీసీ డిపోకు తరలించారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, డిఎస్పీ భక్తవత్సలం, మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, అంజనేయ ప్రసాద్, ఆంజనేయ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "మొంథా" తుఫాన్ నేప థ్యంలో నియోజకవర్గ ప్రజ లు అప్రమత్తంగా ఉండా లని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపా రు. ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బంగాళాఖాతం లో ఏర్ప డిన తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో కొన్ని మండలాల్లో సుమారు 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశ ఉందని తెలిపారు. సోమవారం సాయంత్రం నుంచి 29వ తేదీ వరకు ప్రజలు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలన్నారు. వర్షాల సమయాల్లో కాల్వలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లరాదన్నారు. లోతట్టు ప్రాంతాలు, శిథిల భవనాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులకు సూచించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుఫాన్ ముప్పును ఎదుర్కోవాలన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని అడ్డుకుంటాం

పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండలంనందు ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణపోస్టర్‌ను పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ఆవిష్కరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఉద్యమించి అడ్డుకుంటామని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కోసం రచ్చబండ కార్యక్రమం ప్రతి పంచాయతీ లో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్య నాణ్యతగా అందాలని భావించి రూ. 8,480 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని గత వైసిపి ప్రభుత్వంలో నాటి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని వివరించారు. 2023-24 లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలు ప్రారంభించి వాటిల్లో 750 ఎంబీబీఎస్ సీట్లను జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని, పాడేరు, పులివెందుల మెడికల్ కాలేజీలను సిద్ధం చేశాక జాతీయ వైద్య మండలి యాభై సీట్ల చొప్పున ఇస్తామని చెప్తే ఇవ్వొద్దని లేఖ రాసి చంద్రబాబు విద్యార్థులకి అన్యాయం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మిగిలిన పది కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి ఇవ్వడం దుర్మార్గమైనదని, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీనివల్ల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకి మెడికల్ చదువులు అందని ద్రాక్షగా మారనున్నదని, ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా చంద్రబాబునాయుడు, లోకేష్ లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తుల్ని, భూముల్ని తమ బినామీలకి కట్టబెట్టారని విమర్శలు చేశారు. జగన్మోహన్ రెడ్డి పేదల కోసం పరితపిస్తే, చంద్రబాబునాయుడు కార్పొరేట్ వర్గాలు, బినామీల కోసం పని చేస్తున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని తెలిపారు. మెడికల్ కాలేజీలను యథాతథంగా కొనసాగించేంత వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వ మెడలు వంచుతామని డాక్టర్ సునీల్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలుపులపల్లి బాబురెడ్డి, మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, రాజారత్నం రెడ్డి, జడ్పిటిసి దేవకి, వైస్ ఎంపిపి ద్వారకానాథ్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శిఅమర్నాథ్, రాష్ట్ర బి.సి.సెల్ అధికార ప్రతినిధి యతీష్, జయచంద్రా రెడ్డి, మండల యువత అధ్యక్షుడునవీన్ రెడ్డి, సర్పంచ్ మణి, బందపల్లె సర్పంచ్ త్యాగరాజులు, నాగరాజాభరత్, హరి, లోకేశ్వర్, రాంమూర్తి, జయపాల్, శంముగం షణ్ముగం షణ్ముగం బాలాజీ వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లా బాబుపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం! మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం!

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని తన నివాసంలో మాజీ కౌన్సిలర్ అంజుమన్ కమిటీ సెక్రటరీ ఇబ్రహీం ఆదివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబుపై కొంతమంది గత మూడు రోజులుగా వైసిపి కోవర్టులు నకిలీ మద్యం తయారీలో చల్లా బాబుకు సంబంధం ఉన్నట్లు ఫేక్ ఆడియో రిలీజ్ చేయడం జరిగిందన్నారు ఆయన వ్యక్తిగత జీవితాన్ని భగ్నం చేసే విధంగా కుట్రపన్నారన్నారు. చల్లా బాబు గత 40 సంవత్సరాలుగా వారి తండ్రి చల్లా ప్రభాకర్ రెడ్డితో కలిసి పార్టీ పెట్టిన నాటి నుండి ఎంతో నిబద్ధతతో టిడిపి పార్టీలో కొనసాగడం జరిగిందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు కోసం తమకున్న ఆస్తులు సైతం అమ్మి ఖర్చు చేయడం జరిగిందన్నారు అలాంటి కుటుంబానికి చెందిన వ్యక్తిపై అసత్య ప్రచారాలు చేస్తూ ఆయనను పార్టీ నుండి దూరం చేసే విధంగా కుట్రపన్నారన్నారు.అదే నిబద్ధతతో ఎన్నికల్లో పోటీ చేసి వైఎస్సార్ సీపీ శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రతి ఎన్నికల్లో 50 వేలు మెజార్టీ వస్తే ఈ ఎన్నికల్లో 6000 మెజార్టీ కి దిగజార్చడం జరిగిందన్నారు ఆనాడు నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు కి వస్తుంటే వైసీపీ శ్రేణులు అడ్డుకొని రాళ్లు వేయడం జరిగిందన్నారు ఎదురు నిలిచిన టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి పై మిగతా కార్యకర్తలు 350 మంది పైన అక్రమ కేసులు పెట్టి మూడు నెలలు నాలుగు నెలలు జైల్లో పెట్టడం జరిగిందన్నారు. వైసిపి కోవర్టులుగా ఉండి అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని గుర్తించి వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరిస్తున్నామన్నారు ఇప్పటికైనా వ్యక్తిగత ఖననం చేయడం మాని నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై దృష్టి సాధించాలని వైసీపీ కోవర్టులకు సూచిస్తున్నామన్నారు చల్లా బాబుకు నియోజవర్గ పరిధిలోని అన్ని గ్రామల నాయకుల కార్యకర్తల మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు.

చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి విద్యార్థి విభాగం నేతల అభినందల వెల్లువ

కోటి సంతకాల సేకరణను బాధ్యతగా తీసుకోవాలని సూచన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌లను నియమించారు. జోన్- 4 కింద ప్రకాశం, ఎస్‌పీఎస్ నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని నియమించారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడటంతో పలువురు పార్టీ నేతలు, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున చెవిరెడ్డి నివాసంకు చేరుకుని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితో పాటు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలను శాలువలు, గజమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన విద్యార్థి విభాగం నేతలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేఖిస్తూ చేపట్టాల్సిన కోటి సంతకాల సేకరణ ను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ నేతలతో కలసి విద్యార్థి సంఘం నేతలు ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి సంఘం నేతలు పాల్గొన్నారు.

చెస్ ఆటతో మేధాశక్తి పెంపు

-పాకాల లయన్స్ పబ్లిక్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ మారసాని విజయబాబు

విశాలాంధ్ర-పాకాల: చెస్ ఆడటం వలన మేధాశక్తి బాగా పెరుగుతుందని, చెస్ బాగా ఆడేవారు జీవితంలో దేనినైనా సాధించగలరని పాకాల లయన్స్ పబ్లిక్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ మారసాని విజయబాబు తెలిపారు . లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల, సత్యం చారిటబుల్ ట్రస్ట్, సహచర సమాంతర ఆలోచనల సామాజిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మారసాని విజయబాబు మాట్లాడుతూ గెలుపునకు పునాది చెస్ అని , అందువల్ల మండలంలోని విద్యార్థులకు చెస్ పై మక్కువ కలిగించేందుకు ఈ పోటీలను ఏర్పాటుచేసినట్టు చెప్పారు. పోటీల అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల అధ్యక్షుడు పోతుగుంట అనీల్ మాట్లాడుతూ ఈ పోటీలు చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగాయని, ఇందుకు సహకరించిన మండల విద్యాధికారి బాబ్జీ, పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ, అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ట్రోఫీలతో పాటు మెడల్స్, సర్టిఫికెట్లు లయన్స్ సభ్యులు అందించారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లతో గౌరవించారు. ఈ మేరకు బహుమతులు అందుకున్న వారిలో అండర్ 7 లో గోల్డ్ మెడల్ శశాంక్ చౌదరి, సిల్వర్ మెడల్ చరణ్ తేజ్ రెడ్డి, అండర్ 9 గోల్డ్ మెడల్ చికిత్ రాయల్, సిల్వర్ మెడల్ రుత్విక్ రెడ్డి, అండర్ 11లో గోల్డ్ మెడల్స్ జి ఇషాన్ రాయల్, సిల్వర్ మెడల్ ఏ మోహిత్ రాజ్, ఇ సంతోష్ లకు, బ్రాంజ్ మెడల్ పి పవాజ్, అండర్ 13లో గోల్డ్ మెడల్ శ్యాశి బేబీ, సిల్వర్ మెడల్ సృజన్, ఎ విజయ్ చరణ్ లకు, బ్రాంజ్ మెడల్ పి సాత్విక్, అండర్ 15లో గోల్డ్ మెడల్ ఎన్ హరినాథ్, సిల్వర్ మెడల్ హర్షవర్ధన్, జి ధీరజ్ లకు, బ్రాంజ్ మెడల్ డి సాయి తన్మయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల సెక్రటరీ మారసాని మహేష్ బాబు, ట్రెజరర్ మారసాని నాగేంద్ర, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ నెల్లూరు ధనంజయ, సహచర మండల అధ్యక్షుడు జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-తొట్టబేడు: మండలంలోని తహసీల్దారు కార్యాలయాన్ని ఆదివారం కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో భవనం పాతది కావడంతో ఉరుస్తోంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమీపంలోని సమగ్ర శిశు పథక కార్యాలయంలోకి తాత్కాలికంగా మార్చి కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దారు భారతికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో 30 పోలీస్ యాక్ట్ అమలు

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్రంలో సంచలం సృష్టించిన చిత్తూరు మాజీ మేయర్ అనురాధ ఆమె భర్త కటారి మోహన్ ల హత్య కేసులో ఐదు మంది నిందితుల పై నేరం రుజువైందని చిత్తూరు కోర్టు నిర్ధారించిన సంగతి తెలిసిందే. ఈ కేసు లో నిందితులకు సోమవారం న్యాయస్థానం శిక్ష ఖరారు చేయనున్నది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చిత్తూరులో 30 పోలీస్ యాక్ట్ అమలుతోపాటు చిత్తూరు కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ తెలిపారు. 2015 నవంబర్ 17వ తేదీన చిత్తూర్ నగర్ పాలక కార్యాలయంలో అప్పటి మేయర్ కటారి అనురాధ ను తుపాకీతో కాల్చి హత్య చేయగా, ఆమె భర్త కటారి మోహన్ ను నరికి హతమార్చారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ కేసులో 21 మందిని నిందితులగా పోలీసులు గుర్తించారు. ఈకేసు సంబంధించి 122 మంది సాక్షలను విచారించారు. పది సంవత్సరాల అనంతరం ఈ కేసు సంబంధించి నిందితులకు శిక్ష ఖరారు కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఈ హత్యా ఘటనలో నిందితులుగా ఉన్న ఐదు మందిపై నేరం రుజువైనట్లు కోర్టు పేర్కొంది. వీరికి సోమవారం శిక్ష ఖరారు చేయన్నట్లు న్యాయమూర్తి తెలిపారు. మిగిలిన ముద్దాయిలపై న్యాయస్థానం కేసును కొట్టివేసింది.ఈ కేసుకు సంబంధించి నిందితులకు శిక్ష ఖరారు కానున్న నేపథ్యంలో సోమవారం చిత్తూర్ నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏనుగుల గుంపుతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం చిన్నరామాపురం గ్రామంలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. తిరుపతి జిల్లా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, చంద్రగిరి సబ్ డివిజన్ డీఎస్పీ మనోహర్ ఆచారి ఆదేశాల మేరకు చంద్రగిరి ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ కలిసి చంద్రగిరి మండలం చిన్నరామాపురం, భీమవరం, బి. కొంగర వారిపల్లి, మరియు చుట్టుపక్కల గ్రామాలలో ఏనుగులు గుంపుగా అడవి ప్రాంతం నుండి గ్రామాలకు వస్తున్నందున ముందు చర్య నిమిత్తము ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు. ఏనుగులు సంచరిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీస్ వారికి మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లకు వెంటనే సమాచారము తెలియజేయవలెనని పోలీసు శాఖ వారు కోరారు.

పోలియో రహిత ప్రపంచం కోసం సైకిల్ యాత్ర

విశాలాంధ్ర - చంద్రగిరి: పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు రోటరీ క్లబ్ సభ్యులు బెంగళూరు నుండి తిరుపతివరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రపంచ పోలియో దే సందర్భంగా నిర్వహించిన ఈ యాత్రలో పదిమంది సైక్లిస్టులు పాల్గొన్నారు. చంద్రగిరి కోట వద్ద ఆగి స్థానిక ప్రజలకు పోలియో నిర్మూలన ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ బెంగళూరు జిల్లా గవర్నర్ బి.ఆర్. శ్రీధర్ మాట్లాడుతూ భారత్ ఇప్పటికే 12 సంవత్సరాలుగా పోలియో రహిత దేశంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ తిరుపతి జిల్లా సెక్రటరీ మాగం హేమచంద్ర, ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి, మాజీ అధ్యక్షుడు సోము రవికుమార్, సంకల్ప హాస్పిటల్ ప్రతినిధి సోమేశ్వర్ బండ్ల తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని తొలగించిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారయంత్రాంగం

విశాలాంధ్ర -తిరుపతి : నగరంలోని గాలివీధిలో శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని ఆదివారం ఉదయం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. గాలివీధిలోని షేక్ అన్వర్ బాషాకు చెందిన ఇల్లు శిథిలావస్థకు చేరుకుంది. వర్షాల నేపథ్యంలో కూలిపోయే అవకాశం ఉండడంతో కమిషనర్ ఎన్. మౌర్య ఆదేశాల మేరకు భవనం తొలగించేందుకు యజమానికి నోటీసులు ఇచ్చామని డిసిపీ ఖాన్ తెలిపారు. ఆదివారం ఉదయం ప్రొకలైనర్ సాయంతో, పోలీసుల సహకారంతో, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది కలసి చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలగకుండా తొలగించామని తెలిపారు. ఈ మూడు రోజుల పాటు మొంథా తుఫాను ఉన్న నేపథ్యంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏవైనా కూలిపోయే భవనాలు ఉన్నయెడల తమకు సమాచారం అందితే తొలగిస్తా మని తెలిపారు. తుపాను ప్రభావంతో ఏదైనా సాయం కొరకు హెల్ప్ లైన్ నంబర్లు 0877-2256766, 99000822909 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మధు, ప్లానింగ్ సెక్రటరి లు మానస, గిరిధర్, శరన్ రాజ్ తదితరులు ఉన్నారు.

'మొంథా' తుపాను వస్తోంది అప్రమత్తంగా ఉండండి : తహసిల్దార్ శ్రీదేవి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రాష్ట్రానికి 'మొంథా' తుపాను ముప్పు ముంచుకొస్తోంది.ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి వాయగుండంగా మారింది. మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో ఎం వెంకటరత్నమ్మ లు ఆదివారం తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని గోవిందప్ప నాయుడు కండ్రిగ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ దాము ఆధ్వర్యంలో 'మొంథా' తుఫాన్ పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పునరావసకేంద్రానికి, తహనగర్ పూసలపల్లి, చిన్నాయి గుంట, దండోరు కండ్రిగ, కాళంగి నదిపరివాహ ప్రాంత ప్రజలు నీటి ఉధృత ప్రవాహాన్ని అధిగమించుటకు ఆయా గ్రామాల ప్రజలు తలదాచుకొనుటకు పునరావాసాన్ని ఏర్పాటు చేశామన్నారు. పల్లపు ప్రాంత ప్రజలు మూగజీవాలను కాపాడుకొనుటకు పటిష్టమైన ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఆదేశాలతో ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు.

ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ 28 సాయంత్రానికి కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఈ తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో స్థిరమైన ఈదురు గాలులు గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. మండల కేంద్రంలో రెవెన్యూ సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 28 పంచాయితీలలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలి ప్రజలే యొక్క క్షేమాలు క్షణం క్షణం తెలియజేస్తూ ఉండాలని మండల స్థాయి అధికారులకు హెచ్చరించారు. వీరి వెంట డిప్యూటీ ఎంపీడీవో వీఆర్ఏ అనిల్ అధికారులు పాల్గొన్నారు.

కొత్త కోర్టు భవన నిర్మాణానికి 11 కోట్లతో ప్రతిపాదనలు



విశాలాంధ్ర-సత్యవేదు: సత్యవేదులో కొత్త కోర్టు భవన నిర్మాణానికి గాను 11 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపినట్టు స్థానిక రోడ్లు భవనాల శాఖ ఏఈ ఇజ్రాయిల్ పేర్కొన్నారు.ప్రస్తుతం నడుస్తున్న కొట్టు భవనం మరమ్మతుకు గురి కావడంతో నూతన భవన నిర్మాణానికి సంబంధిత అధికారులు కసరత్తు ప్రారంభించారు.ఇందులో భాగంగానే కొత్త కోర్టు భవన భవన నిర్మాణానికి గాను అవసరమైన స్థలాన్ని సేకరించడానికి రెవెన్యూ అధికారులు సమాయత్తమయ్యారు.ఈ నేపథ్యంలో ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక సత్యవేదులో పర్యటించి మరమ్మతుకు గురైన కోర్టు భవనాన్ని పరిశీలించారు.అనంతరం స్థానిక జోడిషియల్ కోర్టు న్యాయమూర్తి వెంకటనాగరాజు,తహసిల్దార్ రాజశేఖర్,రోడ్లు భవనాల శాఖ అధికారుల బృందం వెంట రాగ వారపు సంత స్థలాన్ని పరిశీలించడం జరిగింది.సర్వే నంబరు 274/1 లో ఉన్న దాదాపు మూడు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.నూతన కోర్టు భవన నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించారు.అయితే ఈ స్థలం ప్రస్తుతం తెలుగు గంగ పరిధిలో ఉన్నందువల్ల స్థలం అప్పగింతకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించినట్టు తెలిసింది.కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలం అప్పగింత ప్రక్రియ పూర్తి కావడంతో పాటు నిధులు మంజూరు కాగానే కొత్త కోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభమవుతుందని స్థానిక రోడ్లు భవనాల శాఖ ఏఈ ఇజ్రాయిల్ చెప్పారు.కాగా అన్ని హంగులు ఆధునిక పద్ధతిలో కొత్త కోర్టు భవన నిర్మాణం జరగనుంది.నిర్మాణంలో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్తో పాటు రెండంతస్తుల నిర్మించనున్నారు.కోర్టు కార్యకలాపాల సంబంధించి అవసరమైన విభాగాలన్నీ ఒకే చోట ఉండేల కొత్త కోర్టు నిర్మాణం ఉండే అవకాశాలు ఉంది.ప్రధానంగా కోర్టుతో పాటు,బ్యాంకు, పోస్ట్ ఆఫీస్,స్టాంపు పేపరు విక్రయ కేంద్రాలు ఉంటుందని ఆర్ అండ్ బి అధికారులు వివరించారు.

దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను విజయవం చేద్దాం - ఎంఆర్పిఎస్

విశాలాంధ్ర - రామకుప్పం : అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడిని ఖండిస్తూ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన సభను విజయవంతం చేసేందుకు మండల పరిధిలోని దళితులు తరలి రావాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ మరియు ఎంఎస్పీ నియోజకవర్గ కో ఇంచార్జ్ వెంకటేష్ లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ ఒకటిన ఏర్పాటు చేయనున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కు సంబంధించిన ఈ నెల 7 న అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి పై జరిగిన పాషవిక దాడిని ఖండిస్తూ హైదరాబాద్ లో ఏర్పాటు చేయనున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనకు భారీఎత్తున తరలి వచ్చి న్యాయమూర్తి పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోనేంతవరకు అలుపెరుగని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ నిరసన కార్యక్రమానికి మండలానికి సంబంధించిన అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంఆర్పిఎస్ మరియు ఎంఎస్పీ అనుబంధ సంఘాలకు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు పాపన్న, మండల ఎంఎస్పీ ఇన్చార్జ్ గోవిందప్ప , జయప్ప, రవీంద్ర, విజయ్ కుమార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాత ఇళ్లలో ఉంటున్న వారు జాగ్రత్తలు పాటించండి : ఎమ్మార్వో ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి : మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణం చేత అక్కడక్కడ పాత ఇంటి గోడలు కూలి పోతున్నాయి. అందువలన మండల తహసిల్దార్ ఎంఎస్ ప్రసన్నకుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, నిర్మించి అనేక సంవత్సరాలు అయినటువంటి పాత ఇళ్లు, పాకలు, పశువుల షెడ్లు వంటి వాటి కింద కాపురం ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని, వర్షాల కారణం చేత గోడలు నాని పడిపోతున్నాయని ఆయన తెలియజేశారు. గతంలో కొన్ని ప్రాంతాలలో గోడలు కూలిపోయి వ్యక్తులు ప్రమాదం నుండి బయటపడ్డారని, బైరెడ్డిపల్లి మండలం ధర్మపురి ప్రాంతంలో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి గోడకూలి చనిపోవడం జరిగినదని, కుప్పం సమీపంలో కూడా కొందరు గోడకూలి మరణించారని ఈ కారణం చేత ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. తమ తమ గ్రామాలలో ప్రమాదకరంగా ఉన్నటువంటి పాత ఇళ్ళను గుర్తించినట్లయితే తమ కార్యాలయ సిబ్బందికి తెలియ చేయాలని, తమకు ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎమ్మార్వో తెలియజేశారు.

మొంథా తుఫాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

అధికారుల సమీక్ష సమావేశంలో తహసిల్దార్ రాజశేఖర్

విశాలాంధ్ర-సత్యవేదు: మొంథా తుఫాను పట్ల మండల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా సత్యవేదు తహసిల్దార్ రాజశేఖర్ కోరారు.ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రానున్న మొంథా తుఫాను ప్రభావంతో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన మండల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దారు రాజశేఖర మాట్లాడుతూ రానున్న నాలుగైదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. మొంథా తుఫానును తేలికగా తీసుకోవద్దన్నారు. ఈనెల 27,28,29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితులపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ శాఖకు సంబంధించిన స్థంబాలు,వాటి పరికరాలను ముందుగానే సమకూర్చుకొని విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు.పైగా విద్యుత్ శాఖ సిబ్బంది వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా అన్ని రకాల అత్యవసర మందులను ముందుగా సిద్ధం చేసుకోవాలని వైద్య శాఖను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో షణ్ముగం, పరిపాలన అధికారి త్రివిక్రమరావు, పిఆర్ ఏఈ ఇబ్రహీంఖాన్, ఎంఈఓ 2 ఉష, మండల వ్యవసాయ అధికారి మురళి, ఇరుగుళం పశువైద్యాధికారి డాక్టర్ దయాకర్, విద్యుత్ లైన్ మాన్ మురగయ్య తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న సినీ నటుడు రామకృష్ణ నాయుడు

విశాలాంధ్ర-పూతలపట్టు: కాణిపాక శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని సినీ నటుడు రామ కృష్ణ నాయుడు దర్శించుకున్నారు. ఈయనకు అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈయన ఓ.జి, కోర్టు, హరిహర వీరమల్లు, తండేల్ తదితర మూవీల్లో నటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం కాణిపాకం వచ్చానని అప్పటికి ఇప్పటికీ ఆలయం చాలా అభివృద్ధి చెందిందని స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం ఐరాల మండలం పాటూరు సమీపంలో ది బ్రెయిన్ అనే సినిమాలో నటిస్తున్నానని ఈ సినిమాకి నిర్మాతగా పాటూరుకు చెందిన జయచంద్ర నాయుడు నిర్మాతగా వ్యవహారిస్తున్నారని తెలిపారు. ఈ సినిమా మంచి సందేశాత్మక చిత్రంగా ఉంటుందని అలాగే కుటుంబ సమేతంగా చూడదగ్గంగా ఉంటుందని తెలిపారు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని దేవున్ని కోరుకున్నానని తెలిపారు.

ప్రమాదవశాత్తు గోడకూలి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి :మండలంలోని ధర్మపురి పంచాయతీ కేంద్రంలో ఇంటి గోడ కూలి వ్యక్తి మృతి చెందాడు గుర్రప్ప కుమారుడు గంగాధర్ (31) అనే కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న దళిత వ్యక్తి ఆదివారం ప్రమాదవశాత్తు తమ గ్రామంలోని పాత ఇంటి గోడ కూలి మృతి చెందడం జరిగినది.ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ ఘటనతో గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.చూస్తూ ఉండగానే తమకళ్ళ ముందరే గోడ కూలి అతను చనిపోవడంతో అక్కడున్న వారు దిగ్భ్రాంతికి లోనయ్యారు. తల్లిదండ్రులకు ఆసరాగా ఉన్నటువంటి కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు భార్య పిల్లల బాధ వర్ణనాతీతంగా ఉన్నది.అనేక రోజుల నుండి మండలంలో కురుస్తున్న వర్షాలకు అనేక చోట్ల ఇండ్లు కూలిపోతున్నాయి.ఈ క్రమంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది.

మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి :ఎంపిడిఓ మధుసూదన్ రావు

విశాలాంధ్ర-గూడూరు : మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో తుపాన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కి మొంథా తుఫాను ప్రభావం ఎక్కువ ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, దీనివలన మన ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా గ్రామ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఎక్కడైనా వర్షాల వలన ఇబ్బందులు కలిగితే తక్షణం చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు.ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు.

గూడూరు టిడ్కో కాలనీల నివాసుల సమాచారం ఇవ్వాలి

గూడూరు రూరల్ ఎస్.ఐ తిరుపతయ్య

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రూలర్ పరిధిలోని టిడ్కో హౌసింగ్ కాలనీలలో నివసిస్తున్న ప్రజలు తమ పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని ఎస్ఐ తిరుపతయ్య సూచించారు. ఎవరెవరు నివసిస్తున్నారు, ఎవరు ఇళ్లను బాడుగులకు ఇచ్చారో సమగ్ర సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.టిడ్కో ఇళ్లలో సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు చేసుకున్న వారికి షల్టర్ ఇవ్వడం అసాంఘిక కార్యక్రమాలు ఎవరు చేసినా స్థానిక పోలీసులకి సమాచారం ఇవ్వాలన్నారు. లా అండ్ ఆర్డర్ను బలోపేతం చేయడానికి, అన్ని వర్గాలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.అందరికీ తన మొబైల్ నంబర్ను పంపిణీ చేసి, ఎలాంటి సమస్యలు వచ్చినా సంప్రదించమని తెలియజేశారు.పోలీస్ శాఖ ప్రత్యేక బృందాలను నియమించింది.

వేదమంత్రసారమే సంకీర్తనల తత్వం : డా. బి.చక్రపాణి

విశాలాంధ్ర- తిరుపతి: వేదమంత్ర సారాన్ని సంకీర్తనలుగా మలచి వాగ్గేయ కారులు మనకందించారని పరిహార సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి. చక్రపాణి పేర్కొన్నారు.విశ్వామిత్ర సర్వీస్ సొసైటీ, ఆర్ట్ ఆఫ్ హ్యూమానిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నామ సంకీర్తన వైభవం భక్తి సంగీత కార్యక్రమంలో ఆయన గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కేటీ రోడ్ ఎన్జిఓ కాలనీ లోని అరవింద సొసైటీలో జరిగిన ఈ కార్యక్రమంలో రామస్వామి రఘుపతి,నిర్మల, హేమలత, హరిచందన పలు సంకీర్తనలను గానం చేసి శ్రోతల్లో భక్తి భావాన్ని నింపారు. భజరే భజరే, కలియుగాన వైకుంఠం, అదివో అల్లదివో, నీకే తెలియకపోతే, చక్కని తల్లికి చాంగుభళా వంటి సంకీర్తనలను రస రమ్యంగా ఆలపించి ఎంతగానో అలరించారు. ఈ కచేరీకి కీబోర్డ్ పై చల్లా యుగంధర్,తబలాపై డి.లోకయ్య నాయుడు అనువైన వాద్య సహకారం అందించారు. ప్రముఖ రంగస్థల నటుడు బొందు రామచంద్రారెడ్డి, ఘంటసాల గాన కళాపీఠం అధ్యక్షుడు మల్లం విజయకుమార్ రెడ్డి, ఉపాధ్యాయిని కోవూరు సుధ ఆత్మీయ అతిథులుగా పాల్గొని సంస్థ పక్షాన కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు.సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కే సుబ్రహ్మణ్యం, ప్రముఖ గాయకుడు నాయని మధు, బిజెపి నాయకుడు సీఎం శరవణ, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

నవంబర్ 4, 5 తారీఖున కార్తీక మాస పూజలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సూరినేని వారి పల్లె గ్రామంలో వెలసియున్న గుర్రప్ప స్వామి శివాలయం నందు నవంబర్ నెల 4, 5 తేదీలలో కార్తీక మాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సూరినేని బుజ్జిబాబు నాయుడు తెలిపారు. నాలుగవ తారీఖు మంగళవారం గణపతి పూజ, గోపూజ, కలశ స్థాపన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, లలితా పరమేశ్వరిదేవి లక్ష కుంకుమార్చన, అన్నాభిషేకం, జ్యోతిర్లింగ సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు జరుగుతాయని, 5వ తేదీ బుధవారం రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, లక్ష్మీ గణపతి హెూమం, సుదర్శన హెూమం, మృత్యుంజయ హెూమం నిర్వహిస్తున్నామన్నారు. పూజలు నిర్వహించు రెండు రోజులపాటు ఆలయం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలియజేశారు.

కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు :నాదెండ్ల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన పార్టీ అంటే సామాన్య కార్యకర్త నుంచి ప్రతి ఒక్కరిని అభినందించే పార్టీ అని కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ పౌర సంబంధాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం జనసేన పార్టీ పాలకమండలి అధ్యక్షుడు కొట్టే సాయి నియామకం సందర్భముగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, ఎప్పుడు పార్టీ కార్యకర్తలుకు అండగా ఉంటుంది అని పనిచేసే వారికి పదవులు తానంతట తానుగా వస్తాయని, జనసేన పార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వం తీసుకుంటే సరిపోదు. ప్రజల సమస్యల కోసం పోరాటం చేయాలని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్ , తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు నాయకులు, మాధవ్ మహేష్, కుమార్, జయ ప్రకాష్ ,మైనార్టీ నాయకులు జానీ భాష, చిరు, మండలం నాయకులు నియోజకవర్గ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజకవర్గం తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం తహసిల్దార్ సుధీర్ రెడ్డి. మాట్లాడుతూ మంతా తుఫాన్‌పై వరదయ్యపాలెం మండల అధికారుల సమీక్ష తహసీల్దార్ సుధీర్ రెడ్డి సూచనలు చేశారు. , రాష్ట్రంపై దూసుకువస్తున్న మంతా తుఫాన్ నేపథ్యంలో వరదయ్యపాలెం మండలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సుధీర్ రెడ్డి ఆదేశించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే అక్టోబర్ 26 నుంచి 29 వరకు రాష్ట్రంలో మంతా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున అన్ని విభాగాలు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. మంతా తుఫాన్ ఈ నెల 28 అర్ధరాత్రి లేదా 29వ తేదీ తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లు తెలిపారు. మంతా తుఫాన్ ప్రభావంతో గంటకు 70 నుండి 100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆదివారం కూడా వీఆర్వోలు, వీఆర్ఏ లు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని తెలియజేశారు.

మధుసూదన రావు సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజకవర్గం తిరుపతి జిల్లా రదయ్యపాలెం ఎస్సీ కాలనీలో మాజీ సర్పంచ్ చిన్నా ఆధ్వర్యంలో మాజీ విశ్రాంత వీఆర్వో వై. మధుసూదన రావు గారికి ఘన సత్కారం చేసిన యూత్.సుధీర్ కాలంగా వీఆర్వోగా పురోహి తుడిగా వై.మధుసూదన రావు అందించిన సేవలు చిరస్మరణీయం అభినందనీయం అని మాజీ సర్పంచ్ చిన్నా అన్నారు.వరదయ్యపాలెం ఎస్సీ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వరుని ఆలయంలో విశ్రాంత వీఆర్వో వై మధుసూదన రావు గారిని పట్టు వస్త్రకిరీటం గజమాల శాలువాలతో యువత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికను బహుకరించారు. గోపాలరావు కాలనీలో స్థానిక పేదలకు ఇంటిపట్టల పంపిణీలో వీఆర్వోగా ఆయన చూపిన చొరవ కృషి అభినందనీయం అని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గిరి, అందగాడు, యూత్ సభ్యులు చెంగయ్య,బాబు, నరేష్, అరవింద్, ఎన్టీఆర్ వెంకయ్య, మోహన్, శీను, శివ, తదితరులు మహిళలు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొజ్జల చొరవతో మండలి నియామకం విజయవంతం

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ను సమన్వయంతో పనిచేసి పొత్తు ధర్మంలో భాగంగా జనసేనకు ముక్కంటి ఆలయ చైర్మన్ స్థానం లభించిందని ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రమాణ స్వీకారానికి నాదెండ్ల మనోహర్ ముక్కంటి ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు, ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి అయనకు అధికారిక లాంఛనాలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానం తరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పరిపాలన భవనంలో మంత్రి దర్మకర్తలమండలి కి అభినందనలు తెలిపి దిశానిర్దేశం చేశారు. ఆ తరువాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరతో కూటమిలో సమన్వయం పాటిస్తూ అందరిని ఏకతాటిపై నడిపించడం అభినందనీయమన్నారు. కొన్ని చోట్ల పొత్తులో భాగంగా ఆలయాల చైర్మన్ల స్థానాలు ప్రమాణ స్వీకారం జరిగే ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. కానీ శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే పొత్తు దర్మాన్ని పాటిస్తూ అందరని కలుపుకుపోవడం సంతోషకరమన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం 15 ఏళ్ల పాటు ఖచ్చితంగా అధికారంలో ఉంటుందని రాష్ట్రం మంచి అభివద్ధి పథంలో నదుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంటన తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన నాయకులు కిరణ్ యల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణ శివారులోని ప్రైవేటు కల్యాణమండపంలో జనసేన పార్టీ సమావేశం నిర్వహించారు.

విచ్చలవిడిగా తాగిస్తున్నారు

ఒక్క షాప్ ఒక్క బార్ లో పట్టించుకోలేని ఎక్సైంజ్ శాఖ అధికారులు

పల్లెల్లో బెల్ట్ షాపులు జోరు

నగిరి ఎక్సైజ్ శాఖ వారు కమిషన్ మత్తులో మునిగిపోయారు

సిస్ట్ అల్లేని ముందు బాబుల పై భారం మోపుతున్న గుత్తేదారు

విశాలాంధ్ర- పుత్తూరు: నగిరి నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతోంది ప్రైవేట్ మద్యం పాలసీ రావడంతో విచ్చలవిడిగా జనంచే తప్ప తాగించి అందనంత దోచుకుంటున్నారు నిబంధనను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రతి షాపు వద్ద పక్క షెడ్డు వేసిమరీ ఎక్కడపడితే అక్కడ తాగిస్తున్నారు సమయపాలన లేకుండా పగలు రాత్రి అన్న తేడా లేకుండా అమ్మకాలు సాగిస్తున్నారు బెల్ట్ షాపుల్లో అధిక ధరలతో అమ్ముతున్నారు ఎక్సైంజ్ శాఖ అధికారులు చుట్టపు చూపుగా వచ్చి ఇలా కాదు అలా అంటూ నీతి బోధనలు చేసి పోతున్నారు బెల్టు షాపులు వారిని తీసుకొచ్చి పవర్ లేని సెక్షన్లు కేసులు పెట్టి మిగిలిన వారిని తప్పిస్తున్నారు ఈ అక్రమ అమ్మకాలు ఎక్కువగా శాతం అధికార పార్టీ నాయకుల షాప్ ల వద్ద కొనసాగుతుంది కూటమి ప్రభుత్వం నాయకుల కనుసందుల్లో బెల్ట్ షాపులు నిర్వహణ యదేచ్చగా కొనసాగుతుంది కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులను మహిళలు ప్రతిగటిస్తున్నా వారిని అధికార పార్టీ నాయకుల నయాన భయానో అణచివేస్తున్నారు మా మాటకు ఎదురు తిరిగితే ప్రభుత్వం పథకాలు లబ్ది ఒక్కటి కూడా అందకుండా చేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు దీంతో చేసేది లేక మహిళలు కోపాన్ని దిగమింగుతున్నారు పుత్తూరు ఎక్సైంజ్ స్టేషన్ పరిధిలో నగిరి మండలంలో 7 షాపులకు నింద్ర 2 విజయపురం 4 మద్యం షాపులు ఉన్నాయి వీటికి అనుబంధంగా పుత్తూరు స్టేషన్ పరిధిలో 300కు పైగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు బెల్ట్ షాపుల్లో బీర్లతో సహా అన్ని రకాల బ్రాండ్లను అమ్ముతున్నారు మద్యం షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే నిర్వహించాలి ఉండగా అర్ధరాత్రి వరకు అమ్మకాలు సాగిస్తున్నాయి సిట్టింగ్ రూమ్స్ ఏర్పాటు చేసి విచ్చలవిడిగా తాగిస్తున్నారు గ్రామాల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుంది ఉచిత ఇసుక ఎక్కడ కనిపించకపోయిన మద్యం మాత్రం ఎక్కడ చూడు బెల్ట్ షాపులు ఏరులై పారుతుంది ఎక్సైంజ్ శాఖ అధికారులు ఇకనైనా తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు లేనిపక్షంలో ప్రజా సంఘాలు పుత్తూరు ఎక్సైజ్ పోలీస్ శాఖ వద్ద ధర్నా చేస్తామని మందుబాబులు హెచ్చరించారు

ఎర్రమట్టిని

అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా

విశాలాంధ్ర-పుత్తూరు : శని ఆదివారాల అర్ధరాత్రి ట్రాక్టర్ల ద్వారా తమిళనాడు తరలింపు. చోద్యం చూస్తున్న ఎర్ర మట్టి మైనింగ్ శాఖ రెవెన్యూ పోలీసు అధికారు. నిర్లక్ష్యంగా నివారిస్తున్నారు పుత్తూరు నారాయణవనం మండలం పరిధిలో ఉన్నటువంటి ఎర్ర మట్టి కాలువ మట్టిని పెద్ద ఎత్తున మాఫబ్బందం శనివారం ఆదివారం అర్ధరాత్రి వేళలు అనగా 11 గంటల 30 నిమిషాలకు ట్రాక్టర్ల ద్వారా ఎర్ర మట్టిని రియల్ ఎస్టేట్ వ్యాపారస తరలిస్తూ లక్షలాది రూపాయలు అర్జిస్తున్నారు ఈ మట్టి మాఫియా బృందం.కేవలం శని ఆదివారం మాత్రమే సుమారు 100 నుండి 150 ట్రాక్టర్లు ఎర్ర మట్టిని అర్ధరాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తమిళనాడుకు తరలిస్తూ ఒక ట్రాక్టర్ 1500 / రూపాయల నుండి 2000 /రూపాయల వరకు విక్రయిస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు అక్రమ మట్టి రవాణా మాఫియా బృందం.దలవాయి అగ్రహారానికి చెందిన ఓ వ్యక్తి అధికార పార్టీ అండదండలు ఉన్నాయని నన్ను ఏమీ చేయలేరంటూ తెలుగు గంగ మట్టిని అక్రమంగా తరలిస్తూ వ్యాపారం చేస్తున్నాడు. ఇంత జరుగుతున్న అధికారులు కానీ రెవిన్యూ మైన

తెలుగు గంగ కాలువలో పడి

యువకుడు మృతి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజకవర్గం తిరుపతి జిల్లా పుబ్బల మడుగు సమీపంలో ఘటన వరదయ్యపాలెం మండలం ఉబ్బలమడుగు సమీపంలో గల తెలుగు గంగ కాలవలో .. వరదయ్యపాలెం టౌన్ కు చెందిన డ్రైవర్ చిట్టి అలియాస్ షరీఫ్.. అలాగే కాంబాకం కు చెందిన ఇరిగేషన్ ఏఇ బాబు మనవడు మహిత్ లు యువకుడు ..గల్లంతయ్యారు. ఆదివారం సాయంత్రం కారు కడిగేందుకు కాలువ సమీపంలో గల ర్యాంపు వద్దకు వెళ్లి లోనికి దిగి కాలుజారి వారిద్దరు కాలువలోకి కొట్టుకు పోవడంతో వారి ఆచూకీ లభించలేదు. అటు వరదయ్యపాలెం, ఇటు బీ ఎన్ కండ్రిగ మండలం పోలీసులు ప్రస్తుతం గాలింపుచర్యలు చేపడుతున్నారు.

తుఫానుపై ప్రజలు అప్రమత్తంగా వుండాలి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని ప్రజలందరికీ మండల తహసిల్దార్ తుఫాను వలన హెచ్చరికను జారీ చేశారు.రాబోయే మూడు రోజుల్లో (27,28,29) తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, అందరూ అప్రమ త్తంగా, అత్యంత జాగ్రత్తగా ఉండవలసిందిగా కోరుచున్నారని,ఇప్పటికే మండలంలోని చెరువులు, వాగులు,వంకలు పూర్తిగా నిండి ఉన్నాయి. కాబట్టి ప్రత్యేకంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ రోజులలో చెరువులు, వాగులు, నదులు మొదలైన నీటి వనరుల దగ్గరకు వెళ్లకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలందరూ అవసరం

లేకుండా ఇళ్ల నుండి బయటకు రావద్దు, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు తమ ఇళ్లలోనే సురక్షితంగా ఉండవలసిందిగా మనవి చేయబడ మైనది.ఏవైనా సహాయక చర్యలు అవసరమైతే వెంటనే సంబంధిత వీఆర్వో తహసీల్దార్ గారిని సంప్రదించ వలయునని బైరెడ్డిపల్లి మండల తహసిల్దార్ ఎంఎస్ ప్రసన్నకుమార్ తెలియజేశారు.

పలు చెరువులను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలంలోని పలు చెరువులను కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. మొంథా తుఫాన్ హెచ్చరికలతో ఆదివారం ఆయన శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీతో కలిసి ఏర్పేడు మండలంలోని జంగాలపల్లి చెరువు, పల్లం చెరువులను పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండలంలో చెరువుల పటిష్టతపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం తక్షణ కర్తవ్యం

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర-తిరుపతి: జనసేన పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాసానికి విచ్చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సాదర స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులను, జనసేన కార్పొరేటర్ లను, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా లను మంత్రికి పరిచయం చేశారు. పరిచయ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఇంట మంత్రి నాదెండ్ల మనోహర్ తేనీరు సేవించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజా రెడ్డి లతో కాసేపు మంత్రి నాదెండ్ల వివిధ అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతం మనందరి బాధ్యతని మంత్రి నాదెండ్ల వారికి దిశానిర్దేశం చేశారు. త్వరలో చేపట్టనున్న పార్టీ సభ్యత్వ నమోదు లో ఉమ్మడి చిత్తూరు జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. పార్టీ సానుభూతిపరులు, పవన్ కళ్యాణ్ అభిమానులను కార్యకర్తలుగా మలుచుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. కొత్తవారిని సీనియర్స్ కలుపుకుని పోయేలా చూడాలని ఆయన వారికి సూచించారు. జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు వార్డుబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కు మంత్రి నాదెండ్ల సూచించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొనేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బయలుదేరి వెళ్లారు. శ్రీకాళహస్తి దేవస్థానంకు చేరుకోగా మంత్రి నాదెండ్ల మనోహర్ కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, పాలకమండలి సభ్యులు, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్, జనసేన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్ శ్రీకాళహస్తీశ్వరుని, అమ్మవారిని దర్శించుకున్నారు.

కొండరాజు కాలువ ఎస్టి కాలనీలో పులి సంచారం

విశాలాంధ్ర-పూతలపట్టు: తవనంపల్లి మండలం కొండ్రాజు కాల్వ గ్రామ పంచాయతీ పరిధిలో పులి సంచారం చేస్తున్నట్లు సమాచారం. కొండ్రాజుకాల్వ గ్రామం ఎస్టి కాలనీలోని అబ్బాస్ అనే వ్యక్తికి చెందిన మేకలను పులి నోట కరచుకొని వెళ్లినట్లు చెబుతున్నారు. విషయాన్ని గ్రామస్తులు ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వారు స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని పర్యవేక్షించి చుట్టు పక్కల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామస్తులు. ఒంటరిగా తిరగరాదని, పశువులు, గొర్రెలు, మేకలు, మేత రైతులు ఒంటరిగా వెళ్లకూడదని, అడవి పరిసరాలు ప్రాంతాల్లో పొలాల దగ్గర రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అరగొండకు సమీపంలోని కామాలూరుకు వెళ్లే దారిలో కూడా పులి కనిపించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ గ్రామంలో సర్పంచ్ దండోరా వేయించారు.

అదానీ కోసం ఎల్ఐసిని దివాలా తీయిస్తున్న ఘనుడు మోదీ

సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-తిరుపతి: భారతదేశంలో కోట్లాదిమంది ఎల్ఐసి పాలసీదారులు తమ కష్టార్జితంతో ఎదిగిన ఎల్ఐసి ని ఆదాని కష్టాల నుండి గట్టెక్కించడానికి ఎల్ఐసి లోని 32 వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును అదాని గ్రూపులకు మళ్లించడం కేటాయించడం మోదీ సర్కారు ఆ రకంగా ఎల్ఐసి పై ఒత్తిడి తీసుకురావడాన్ని సిపిఐ జిల్లా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ప్రధాని ఎల్ఐసికి మళ్లించిన 32 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తిరిగి ఎల్ఐసికి జమ చేసేలా చర్యలు తీసుకోవాలని అందుకోసం ప్రజానీకం పోరాటాలకు సిద్ధపడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒక ప్రకటన తెలిపారు. అదానీ పై లంచం..మోసం.. ఆరోపణలపై అమెరికాలో కేసులు నమోదు చేసిందని అమెరికా యూరోపియన్ బ్యాంకులు అదాని కి రుణాలు ఇవ్వడానికి ససే మీరా అనడంతో దిక్కుతోచని స్థితిలో ఆదాని గ్రూపులు అప్పులు చెల్లించలేని స్థితిలో దివాలా తీసిన అపర కోటీశ్వరుడు. ప్రపంచ బిలియనీర్ అయిన అధాని ని ఆదుకోవడం కోసం ఎల్ఐసి పై ఒత్తిడి తెచ్చి అదాని గ్రూప్ సంస్థలకు 32 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మళ్లించడం జరిగిందని. ఆదాని పోర్టుకు 5 వేల కోట్ల బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసిందని ఇది ఎక్కడ నిర్ణయించారని ఆయన ప్రశ్నించారు. దీనిని తీవ్రంగా సిపిఐ వ్యతిరేకిస్తోందని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అంతర్జాతీయంగా బ్యాంకులు అదాని సంస్థలకు అప్పులు ఇవ్వటానికి నిరాకరిస్తుంటే అదాని కంపెనీలన్నీ డొల్ల కంపెనీలు అని ఆదానీ చేసే వ్యాపారాలు మొత్తం మోసపూరితమని ప్రపంచం కోరే కోస్తుంటే మన దేశ ప్రధాని మాత్రం గుజరాత్ ప్రాంతం వాడ ని ప్రాణ స్నేహితుడిని యావత్తు దేశ సంపదను దోచిపెట్టటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని గతంలోను ప్రస్తుతం విద్యుత్ రంగాన్ని.. రైల్వేలను.. ఎయిర్ పోర్ట్ లను.. పోర్టులను.. బిఎస్ఎన్ఎల్ లను దివాళ తీయించి అంబానీ అదానీలకు అప్పజెప్పి ఎందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగా మన రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సైతం పదానికి అప్ప చెప్పటానికి ప్రయత్నం చేస్తుంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు కాని పవన్ కళ్యాణ్ కానీ పళ్ళెత్తు మాట మాట్లాడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఓటమినేతల అభిప్రాయాలు చెప్పాలని ఎల్ఐసిని కాపాడాలని ఎల్ఐసి నుండి 32 వేల కోట్లు మళ్లించడానికి తిరిగి ఎల్ఐసి లో జమ చేసేలా పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రం నుండి నిధులు రాబట్టడానికి ప్రయత్నం చేయాల్సింది పోయి విశాఖ ఉక్కును అమ్మేస్తున్న పోర్ట్ లను ఆదానికి అప్పచెబుతున్నా ఎల్ఐసి నుండి 32 వేల కోట్ల రూపాయల ప్రధాతనాన్ని ప్రధాని గ్రూపుకు బదిలీ చేస్తున్నా పల్లెత్తు మాట మాట్లాడలేని చేతగాని చవట దద్దమ్మ లా చంద్రబాబు పవన్ కళ్యాణ్ మాట్లాడకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. అందుకోసం రాష్ట్రంలో ప్రజానీకం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడాలని ఆయన సూచించారు.

పోలీస్ ఆయుధాల ప్రదర్శనశాల ప్రారంభం

విశాలాంధ్ర-చిత్తూరు: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఆదివారం చిత్తూరు ఏఆర్ పోలీస్ మైదానంలో ఏర్పాటు చేసిన పోలీస్ ఆయుధ ప్రదర్శనశాలను జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ ప్రారంభించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా అమరులైన పోలీసులను స్మరించుకుంటూ పోలీస్ ఆయుధ ప్రదర్శనశాలను నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా పోలీసులు వినియోగించే ఆయుధాలు వివిధ రకాల పరికరాలను ఈ ప్రదర్శనశాలలో ఉంచారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ ఆయుధాలు వాటి వినియోగం తదితర అంశాలపై జిల్లా ఎస్పీ స్వయంగా అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనశాలలో పోలీస్ యంత్రాంగం వినియోగించే తుపాకుల ఇతర పరికరాలతో పాటు, డాగ్ స్క్వాడ్ ద్వారా పోలీస్ దర్యాప్తుల్లో వాటి పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్ విభాగంలో బాంబులను గుర్తించడం వాటిని ఎలా నిర్వీర్యం చేయడం, కమ్యూనికేషన్ విభాగం, ఫింగర్ ప్రింట్స్ క్లూస్ టీం, ట్రాఫిక్ నియంత్రణలో ఉపయోగించే పరికరాలు, డ్రోన్ స్టాల్, సైబర్ క్రైమ్ స్టాల్, పోలీస్ వాహనాలను ఈ ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు స్థానిక ప్రజలకు వీటిపై అవగాహన కల్పించారు. ఏఎస్పీ శివానంద కిషోర్, చిత్తూర్ డిఎస్పి సాయినాథ్ ఏఆర్ డిఎస్పి లు చిన్ని కృష్ణ, మహబూబ్ బాషా, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఏనుగుల గుంపు హల్చల్

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం చిన్న రామాపురంలో తెల్లవారుఝామునే 9 ఏనుగుల మంద గ్రామం లోకి ప్రవేశించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామస్తులు తలుపులు మూసుకుని భయంతో వణికిపోతున్న పరిస్థితి నెలకొంది. గత జనవరి 19న పక్క గ్రామమైన కొంగరవారిపల్లెలో ఉపసర్పంచ్ రాకేష్ చౌదరిని తొక్కి చంపిన అదే ఏనుగుల గుంపుగా భావిస్తున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ ద్వారా అధికారులు హెచ్చరిక సందేశాలు పంపారు. ఏనుగుల కదలికలపై నిఘా పూర్తిగా లేకపోవడంతోనే ఈ సంఘటనలు పునరావృతమవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కణితమడుగు అడవి ఏనుగులు రాత్రిళ్ళు నివాసానికి అనుకూలంగా ఉండడంతో అక్కడే ఉంటున్నట్లు గ్రామస్తుల సమాచారం గత వారం రోజులుగా ప్రతిరోజూ గ్రామాల లోకి ఏనుగులు సంచరిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. ఏనుగుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాల్సిన అధికారుల నిర్లక్ష్యం ఆశ్చర్యకరమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఏనుగుల వల్ల నష్టపోయాకే స్పందిస్తారా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నవంబర్ 2న ఎల్వీఎం3 -ఎం5 రాకెట్ ప్రయోగం

- సాయంత్రం 5.25 గంటలకు రాకెట్ ప్రయోగం
- త్వరలోనే సరికొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ సేవలు అందించనున్న ఇస్రో
- టవర్ లేకుండానే ఇకపై ఇంటర్నెట్.. ఇస్రో నెక్స్ట్ లాంచ్ టార్గెట్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: మీరు కొండల్లో ఉన్న లోయల్లో ఉన్న మీ మొబైల్ ఫోన్ ఇక పని చేస్తుంది. సిగ్నల్స్ లేవు అనే బెడద అసలే ఉండదు. మీ ఇంటర్నెట్ హై స్పీడ్‌తో పరుగెడుతుంది. ఏదో ఓ నెట్‌వర్క్ కంపెనీకి యాడ్ కాదు, నవంబర్ శ్రీహరికోట నుంచి ఓ రాకెట్ ప్రయోగం ద్వారా ఇదంతా జరగనుంది. బాహుబలి రాకెట్‌గా పేరుగాంచిన ఎల్‌విఎం-4 రాకెట్ ద్వారా అమెరికాలో తయారైన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సిద్ధమైంది. శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండవ లాంచ్ ప్యాడ్ నుండి నవంబర్ 2 తారీకులో మరో భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రో శాస్త్రవేత్తలతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన సీఎంఎస్ 03 కమ్యూనికేషన్ ఉపగ్రహంను ఎల్‌వీఎం-3ఎం-5 రాకెట్ ద్వారా ఈ సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు రెడీ అయ్యారు. ఎల్‌వీఎం-3ఎం-5ను నవంబర్ 2వ తేదీ సాయంత్రం 5.25 గంటలకు ఈ ప్రయోగం చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయోగం ద్వారా 6,500 కిలోల బరువైన బ్లాక్-2 బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. ఈ ప్రయోగం ద్వారా

స్మార్ట్ ఫోన్ కు ప్రత్యక్ష అనుసంధానం సులభతరం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ ఫోన్ వినియోగదారులు భూమిపై ఉండే టవర్ల మీద ఆధార పడకుండా నేరుగా కాల్స్ చేసుకోవడానికి.. బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా భారత దేశంలోని మారుమూల ప్రాంతాలకు.. కొండల్లో, కొనల్లో, దట్టమైన అడవి ప్రాంతాల్లో కూడా సరికొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఈ సీఎంఎస్ ఉపగ్రహం దోహదపడుతుంది. ఇప్పటికే కమ్యూనికేషన్ రంగానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుండి ఎన్నో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను నింగికి పంపి ఘన విజయం సాధించారు. అయితే ఈ ప్రయోగం కమ్యూనికేషన్ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచే దిశలో ఇస్రో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించింది. సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని నవంబర్ 2వ తేదీ ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు నిర్ణయించారు. అయినా తుఫాన్ కారణంగా ఈ ప్రయోగాన్ని వాయిదా వేస్తూ నవంబర్ 2వ తారీకు ఈ ఎల్ వి వీ-3-వీ5 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు తారీకును ఖరారు చేశారు. ఈ రాకెట్ ప్రయోగం గనుక విజయవంతం అయితే భారతదేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తృతంగా అందించేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. ఈ ప్రయోగానికి సంబంధించి త్వరలోనే శాస్త్రవేత్తలు ఎమ్మార్ ఆర్ సమావేశంలో రాకెట్ కౌంట్ డౌన్ సమయాన్ని తెలపనున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.